గంగపుత్రుల సంక్షేమానికి కృషి

గంగపుత్ర సంఘం భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

కమలానగర్‌లో మండేపల్లి గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు

అంబర్‌పేట, ఆగస్టు 11 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంటలో నూతనంగా నిర్మించిన అంబర్‌పేట గంగపుత్ర సంఘం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. దీనికి కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పి. రామస్వామి, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కూన సుధాకర్, ఇతర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

గోల్నాక : అంబర్‌పేట నియోజకవర్గంలోని గంగపుత్రుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తున్నాని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం గోల్నాక డివిజన్ గంగానగర్‌లో కొత్తగా నిర్మించిన మండేపల్లి గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ భవనాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగిందన్నారు. అన్ని కులాలకు కేసీఆర్ ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో మండేపల్లి గంగపుత్ర సంఘం ప్రతినిధులు కాశీరాం, సందరి శ్రీనివాస్,యాదగిరి, ప్రవీణ్ కుమార్, సింగీతం సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ ప్రారంభం

గోల్నాక డివిజన్ గంగానగర్‌లో కొత్తగా నిర్మించిన మండేపల్లి గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోఆదివారం కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు కార్పొరేటర్‌ను సన్మానించారు.

గంగమ్మ గుడి నిర్మాణానికి సహకరించాలి

గోల్నాక డివిజన్ గంగానగర్‌లో కొత్తగా నిర్మించిన మండేపల్లి గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి సహాయ, సహకారాలు అందించాలని ఆ సంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రికి వినతి పత్రం అందించారు.

మహిళలకు అండగా ఉంటాం

మెహిదీపట్నం, ఆగస్టు 11: మహిళలకు అండగా ఉంటామని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకిలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను పలువురు మహిళలు కలిసి తమ సమస్యలను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలను మహిళలకు అందించడానికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

అన్నివర్గాల అభివృద్ధికి కృషి

అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆసిఫ్‌నగర్, మల్లేపల్లి డివిజన్లకు చెందిన పలువురు ఎమ్మెల్యేను కలిసి డ్రైనేజీ, తాగు నీటి సమస్యలు విన్నవించగా.. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను చేపడతామన్నారు.

-మెహిదీపట్నం

దేశాభివృద్ధిలో.. భాగస్వాములు కావాలి

పూర్వ విద్యార్థికి ప్రశంసాపత్రం ఇస్తున్న డాక్టర్ రాములు, శ్రీకిషన్ బద్రుక

కాచిగూడ : విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఓయూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎం. రాములు అన్నారు. బద్రుక కళాశాల కామర్స్ అండ్ ఆర్ట్స్(బీసీసీఏ), బద్రుక ఎడ్యుకేషనల్ సొసైటీ(ఎస్‌జీజీబీఈఎస్) ఆధ్వర్యంలో నయోనరా-24 పేరుతో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ రాములు హాజరయ్యారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి పెన్నార్ ఇండస్ట్రీస్ సీఎఫ్‌వో శ్రీకాంత్ భక్కడ్, కళాశాల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక, డైరెక్టర్ జనరల్ అభిరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.వెంకటయ్య, జానకీరాం, పాల్గొన్నారు.

శ్రీ హనుమాన్ బాలాజీ మందిర వార్షికోత్సవాలకు ఏర్పాట్లు

అబిడ్స్, ఆగస్టు 11 : శ్రీ హనుమాన్ బాలాజీ మందిరం వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు పి. సత్యం చారి, బ్రహ్మోత్సవ అధ్యక్షుడు గొరిగె శ్రీనివాస్ తెలిపారు. ఆలయం ఆవరణలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 19న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు 23వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి నిత్యంపూజలు జరగనుండగా 22న స్వామి వారి కల్యాణం నిర్వహించేందుదుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించారు. 21నుంచి 23వ తేదీ వరకు మధ్యాహ్నం, రాత్రి అన్న ప్రసాద పంపిణీ నిర్వహిస్తామన్నారు. కల్యాణ మహోత్సవానికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు, నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్‌కుమార్ విచ్చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు సుదర్శనం, కార్యదర్శి బి. రమేశ్, సహాయ కార్యదర్శి డి. శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, బ్రహ్మోత్సవ కార్యదర్శి డబ్ల్యు పవన్, రాంచందర్, కె అశోక్, గొరిగె యాదయ్య పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

నృత్య దీక్షాలయం ఏడవ వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాట్య గురువు డాక్టర్ పి.రమాదేవి, డాక్టర్ అనుపమ కైలాస్ విచ్చేశారు. నృత్య దీక్షాలయం సాంస్కృతిక సంస్థ విద్యార్థినులచే కూచిపూడి నృత్యాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

- రవీంద్రభారతి

గోల్కొండ ఎల్లమ్మకు శాంతి పూజ

బోనాలు ముగియడంతో గోల్కొండ ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారికి శాంతి పూజ నిర్వహించారు. ఈవో శ్రీనివాస్ రాజు,ఆలయ కమిటీ సలహాదారు సిరుగుమల్లె రాజువస్తాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సత్యం రెడ్డి, బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్‌కుమార్ చేతుల మీదుగా కులవృత్తుల వారికి జీతభత్యాలతో పాటు, బియ్యం, చీరలను అందించారు. ఈ కార్యక్రమంలో కులవృత్తుల సంఘం మాజీ అధ్యక్షుడు సాయిబాబాచారితో పాటు నూతన అధ్యక్షుడు శివశంకర్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

బోనాల ఉత్సవాలు

భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బస్తీలోకి కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయంలో తెల్లవారు జాము నుంచే భక్తులు బారులు తీరి, బోనంతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఉత్సవాల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహ, కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షుడు నర్సింగరావు, భోలక్‌పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్ అమ్మ వారికి పూజలు చేశారు.

- ముషీరాబాద్

శ్రావణ బోనాలు

గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని శ్రీలక్ష్మిఉప్పలమ్మ ఆలయంలో శ్రావణ బోనాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గుర్రం చంద్రకళ శంకర్, బీజేపీ నాయకులు వినయ్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, కోశాధికారి పవన్‌కుమార్, కమిటీ సభ్యులు పద్మావతి, రాధా, ప్రసన్న లక్ష్మి, ఎస్.భానుమతి, విజయకుమార్, సతీశ్, ముఖేశ్ పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

కావడి యాత్ర

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని లోధ్ క్షత్రియ కావడి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కావడి యాత్రలో ధూల్‌పేట్ పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు సాంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొన్నారు. నిర్వాహకులు మునీష్ సింగ్ నేతృత్వంలో ధూల్‌పేట్‌లోని గంగా బౌలి మహా కాళేశ్వర్ ఆలయం నుంచి కావడి యాత్ర ప్రారంభమై మంచిరేవులలోని మచిలేశ్వర స్వామి ఆలయం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్, లోధ్ క్షత్రియ సదర్ పంచాయతీ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

- అబిడ్స్

గ్రంథాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలి



రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రతినిధులు

సుల్తాన్‌బజార్, ఆగస్టు 11 : 35 సంవత్సరాలుగా పౌర గ్రంథాలయాలలో ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరుగలేదని, ప్రస్తుత జాబ్ క్యాలెండర్‌లో ఖాళీలను భర్తీ చేయాలని తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్స్ అసోసియేషన్, లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అభ్యర్థులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఆదివారం అష్టల్‌గంజ్‌లోని రాష్ట్ర, కేంద్ర గ్రంథాలయం ఆవరణలో రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళిని తెలంగాణ లైబ్రరీ స్టూడెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకుల సాయిలు, భార్గవ్, రమేశ్, శంకర్, సత్యనారాయణ కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 35 సంవత్సరాల నుంచి పౌర గ్రంథాలయాలలో ఉద్యోగ నియామకాలు జరుగలేదని ఉద్యోగ ఖాళీలను 800-1000 పోస్టులకి తగ్గకుండా నోటిఫికేషన్ జారీ చేసే విధంగా సహాయ సహకారాలను అందించాలని మురళిని కోరారు. స్పందించిన మురళి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగ నోటిఫికేషన్‌లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారని విద్యార్థులు తెలిపారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

కార్వాన్, ఆగస్టు11 : సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్‌లోని ఎస్‌బీఐ కమ్యూనిటీ హాల్‌లో ఎంపీ నిధులతో రెండవ అంతస్తు భవనం నిర్మించారు. ఈ భవనాన్ని కిషన్‌రెడ్డి ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ నాయకుడు దేవర వంశీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గౌతం రావు, భుజేందర్, అనీల్, రవి, గంగాధర్ పాల్గొన్నారు.

కరాటే నేర్చుకోవడానికి ముందుకు రావాలి

కాచిగూడ, ఆగస్టు 11: కరాటే నేర్చుకోవడానికి విద్యార్థినులు ముందుకు రావాలని జైళ్ల శాఖ డీజీపీ డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. బెంగళూర్‌లో నిర్వహించిన 10వ షోటోఖాన్ జాతీయ కరాటే పోటీల్లో బర్కత్‌పుర జీవీఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు 19 మంది పాల్గొనగా 33 బంగారు, 3 రజత పథకాలు సాధించి, చాంపియన్‌షిప్ కప్‌ను కైవసం చేసుకున్నారు. ఆదివారం జీవీఆర్ కరాటే అకాడమీలో నిర్వహించిన కార్యక్రమానికి జైళ్ల శాఖ డీజీపీ సౌమ్య మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, కరీం, అమృతరెడ్డి, గణ సంతోషినిరెడ్డి పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ సంస్మరణ సభ

చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా ఆదివారం ఆంధ్రా అన్నపూర్ణ డొక్కా సీతమ్మ సంస్మరణ సభ జరిగింది. జస్టిస్ నాగమారుతీ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని సీతమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. నిత్యాన్నదాతగా ప్రసిద్ధి చెందిన డొక్కా సీతమ్మ ఎందరో అభాగ్యులకు అన్న పెట్టిన మహనీయురాలని కొనియాడారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయ్యసూర్య, అభినందన భవాని, పబ్బ వైకుంఠం పాల్గొన్నారు.

- ముషీరాబాద్

ఖుదీరామ్ బోస్ వర్ధంతి

ఆలిండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్యం కోసం 18 ఏండ్ల వయసులో ఉరికంభం ఎక్కిన మహనీయుడు ఖుదీరామ్ బోస్ వర్ధంతి కార్యక్రమాన్ని లక్డీకాపూల్‌లో నిర్వహించారు. ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్, రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, సభ్యులు స్వాతి, నితీశ్, ప్రతిభ, నాగరాజు, వినోద్, సిద్దార్థ్, ప్రణవ, శశాంక్ పాల్గొన్నారు.

- తెలుగు యూనివర్శిటీ

చికిత్స పొందుతూ మహిళ ..

అబిడ్స్: గుర్తుతెలియని మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన అబిడ్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్ఐ గౌరేందర్‌గౌడ్ కథనం ప్రకారం.. 60 ఏండ్ల యాచకురాలు 10న బర్గీఖానలో అపస్మారకస్థితిలో పడి ఉండడాన్ని పెట్రోలింగ్ పోలీస్‌లు గుర్తించి ఉస్మానియాకు తరలించారు. 11న తెల్లవారు జామున చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాలకు అబిడ్స్ పీఎస్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

రైల్లో దొంగతనం

కాచిగూడ : మైసూర్‌రైల్లో దొంగతనం జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన భాస్కర్‌రావు భార్య రత్నకుమారి మైసూర్‌రైల్లో కాచిగూడకు ఆదివారం వచ్చారు. తన బ్యాగును చూసుకునే సరికి 13 తులాల బంగారు ఆభరణాలు, ఖరీదైన ఫోన్ కనిపించ లేదు. అవి దొంగతనానికి గురైనట్లు గుర్తించి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ దేవేందర్ తెలిపారు.

వష్టి కథా సంపుటి పరిచయం

ముషీరాబాద్, ఆగస్టు 11: విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రముఖ రచయిత్రి శైలజా మిత్ర రచించిన జన్మించడమే కవిత్వం, వష్టి కథా సంపుటి పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఆర్. దేవణ్ణ పాల్గొని పుస్తక సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జెల్లి విద్యాధర్, బిక్కి కృష్ణ, ప్రొఫెసర్ జీవీ రత్నాకర్, సరికొండ నరసింహరాజు, మంజుల సూర్య, డాక్టర్ రాధా, శైలజా మిత్రా పాల్గొన్నారు.

పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్ : పింగళి వెంకయ్య కళాసమితి ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్ పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు పురస్కారాలు అందజేశారు. సంస్థ నిర్వాహకులు డాక్టర్ రంజిత్‌కుమార్, మూసా ఆలీఖాన్, బ్రహ్మానందం, చందు ఆంజనేయులు, బిక్కునాథ్ నాయక్, గుర్రపు విజయ్‌కుమార్, హంసవేణి, సాయిలక్ష్మి, భరణి కాంతి, పావని, కనకరత్నం, సంధ్యరాణి, కాశీనాథ్, వెంకన్న, రమేశ్, లక్ష్మీనంద, ప్రపాదరావు పాల్గొన్నారు.

సబ్‌జూనియర్ విషూ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల సబ్ జూనియర్ విషూ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి.ఆదివారం అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో జీహెచ్ఎంసీ మాజీ స్పోర్ట్స్ డైరెక్టర్ ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలను స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రయ్యగౌడ్, సద్గురు, ఆనంత్, సతీశ్ పాల్గొన్నారు.

- గోల్నాక

ఆకట్టుకున్న సంగీత విభావరి

చిక్కడపల్లి, ఆగస్టు11 : గంగోత్రి కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీల్‌వెల్ కార్పొరేషన్ సౌజన్యంతో ఆదివారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్ హాల్‌లో నిర్వహించిన సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకులు సుజాత, దేవాన్షీ , పసుల లక్ష్మణ్, కడలి సురేశ్ తదితరులు పాటలు పాడి అలరించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి పారిజాత, వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రవీణ్ గాయనీ గాయకులు సన్మానించారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కార్వాన్, ఆగస్టు11: పండుగలు సమైఖ్యతకు, స్నేహ భావానికి ప్రతీకలని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ అన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీను పురస్కరించుకొని తీసుకోవాల్సిన బందోబస్తు చర్యలపై ఆదివారం కార్వాన్‌లోని ఎంకే ఫంక్షన్ హాల్లో వెస్ట్ జోన్ సెంట్రల్ పీస్ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి డీసీపీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ.. పండుగలను కుల, మతాలకు అతీతంగా నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో ఏసీపీలు మునావర్‌అలీ, ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ రాములు, పీస్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు..

మాట్లాడుతున్న సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కాచిగూడ, ఆగస్టు 11: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎఫ్‌సీసీ క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి శ్రీహరిచారి అన్నారు. ఎఫ్‌సీసీ క్లబ్ ఆధ్వర్యంలో వృక్షరోపన్ దివాస్‌లో భాగంగా ఆదివారం వీరన్నగుట్ట శివాలయంలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గొట్టాల వినోద్‌చారి, ప్రతినిధులు మొక్కలు నాటి, స్థానికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేణుగోపాలాచారి, పడకంటి అంజయ్యచారి, సంపత్, గోపాల్, నరసింహాచారి, మురళి, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలోభాగంగా నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత తిలక్‌నగర్‌లోని గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేశారు. పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ కె.బి.నర్సింగ్‌రావు, నాయకులు కిశోర్, శ్రావణ్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట

హర్ ఘర్ తిరంగా

అంబర్‌పేట/ గోల్నాక : ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చుక్క జగన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాల శుద్ధిని చేపట్టారు. డీడీ కాలనీలోని స్వాతంత్ర సమరయోధురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహాన్ని శుద్ధి చేశారు. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు ముఖ్యఅతిథిగా హాజరై దుర్గాబాయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణాగౌడ్, నాయిని బుచ్చిరెడ్డి, పి.గోవర్ధన్‌రెడ్డి, పుట్ట పాండురంగయ్య, అజయ్‌కుమార్, చంద్రమౌళి, అశోక్ చిచా, ప్రవీణ్‌కుమార్, నాగరాజచారి పాల్గొన్నారు.

శ్రీరమణ చౌరస్తాలో...

అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా బీజేపీ బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ హాజరయ్యారు. నాయకులు కృష్ణాగౌడ్, అజయ్‌కుమార్, నాగభూషణంచారి, జగన్, యశ్వంత్, ధనుంజయ, దయాకర్ యాదవ్, రాజు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లి నియోజక వర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. గుడిమల్కాపూర్ మండుల గూడ చౌరస్తాలోని శివాజీ మహారాజ్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నగర నాయకులు రమేశ్‌కుమార్, ముఖేశ్‌కుమార్, అంబేద్కర్, ఆయిలయ్య పాల్గొన్నారు.

- మెహిదీపట్నం